ఘనంగా రక్షా బంధన్ వేడుకలు

నగర వ్యాప్తంగా రక్షా బంధన్ వేడుకలను శనివారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా తమ సోదరులకు సోదరీమణులు రాఖీలు కట్టారు. ఈ క్రమంలో అక్కలు తమ తమ్ముళ్లను దీవించగా, అన్నలు తమ చెల్లెళ్లకు అభయ హస్తం అందజేశారు. కలకాలం అండగా ఉంటామని భరోసా కల్పించారు.

- సాక్షి నెట్‌వర్క్



మధ్యకోటలో సోదరులకు రాఖీ కడుతున్న చక్రిక

హసన్‌పర్తి: వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్.నాగరాజుకు రాఖీ కడుతున్న సోదరి రాజేశ్వరి

బీఆర్‌ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్‌భాస్కర్‌కు రాఖీ కడుతున్న సోదరి

మాజీ ఎమ్మెల్యే నరేందర్‌కు కరెన్సీ నోట్లతో తయారు చేసిన రాఖీని కడుతున్న మహిళ

గణేష్‌నగర్‌లో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క

కాజీపేటలో మహమూద్‌కు రాఖీ కడుతున్న శిరీష



హనుమకొండలో రాఖీ కట్టి సెల్ఫీ దిగుతున్న పులి అన్విక దేవ్, అర్షిక దేవ్



అమెరికాలో తన సోదరుడు ప్రసాద్‌కు రాఖీ కడుతున్న వరంగల్ నగరానికి చెందిన అక్క లీలావతి

నయీంనగర్: సోదరులకు రాఖీ కడుతున్న ముస్లిం యువతి

ఖిలా వరంగల్‌లో తన తండ్రి శ్రీనివాస్‌కు రాఖీ కడుతున్న చిన్నారి

భీమారంలో సోదరుడికి రాఖీ కడుతున్న మంజుల

సుబేదారిలో తమ్ముడు ఈశ్వర్‌కు రాఖీ కడుతున్న అక్క అఖిల

భీమారంలో తమ్ముడు శివకు రాఖీ కడుతున్న అక్క సిరి



వరంగల్‌లో సోదరుడికి రాఖీ కట్టిన సహస్ర



హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో సైకిల్ వాకర్స్ అసోసియేషన్ సభ్యులకు రాఖీ కడుతున్న అసోసియేషన్ సభ్యురాలు

రాఖీ కడుతున్న బోయిని సంధ్యారాణి, కిషన్‌పుర

కాజీపేటలో సోదరుడికి రాఖీ కడుతున్న సోదరి శ్వేత

కడిపికొండలో తమ్ముడికి రాఖీ కడుతున్న బస్కె షైనీ

హనుమకొండలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క బట్టి పూజిత

మడికొండ పోలీస్ స్టేషన్‌లో పోలీసులకు రాఖీలు కడుతున్న మహిళా పోలీసులు



కడిపికొండలో తమ్ముడికి రాఖీ కడుతున్న శాన్విక



పెంబర్తిలో తమ్ముడికి రాఖీ కడుతున్న దీక్షిత

హసన్‌పర్తి వంగపహాడ్‌లో రాఖీ కడుతున్న గైనీ సూర్యజ భవాని

హసన్‌పర్తిలో రాఖీ కడుతున్న శ్రుతి

హనుమకొండలో సోదరుడికి రాఖీ కడుతున్న అనూష

హనుమకొండ నందిహిల్స్‌లో సోదరులకు రాఖీ కడుతున్న జమాండ్ల అఖిల

హసన్‌పర్తి గోపాల్‌పూర్‌లో సోదరులకు రాఖీ కడుతున్న సోదరి మాధవి



గణేష్ నగర్‌లో సోదరులకు రాఖీ కట్టి సెల్ఫీ దిగుతున్న సింధు, గ్రంధన, చక్రిక



కాజీపేటలో రాఖీ కడుతున్న సౌజన్య



గోపాల్‌పూర్‌లో కందగట్ల గణేష్‌కు రాఖీ కడుతున్న సోదరి

హనుమకొండలో అన్నకు రాఖీ కడుతున్న కోతి దీక్షిత

మడికొండలో రాఖీ కడుతున్న కూనూరు భానుశ్రీ

హనుమకొండలో తమ్ముడికి రాఖీ కడుతున్న అక్క లత

హసన్‌పర్తి సిద్ధాపూర్‌లో చిన్నారికి రాఖీ కడుతున్న బాలిక

కాజీపేటలో సోదరుడికి రాఖీ కడుతున్న శివాగ్ని



గోపాల్‌పూర్‌లో సెల్ఫీ దిగుతున్న శ్రీజిత, మానిని

క్లుప్తంగా

రమాదేవికి డాక్టరేట్



కేయూ క్యాంపస్: కాకతీయ యూనివర్సిటీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ అండ్ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగం పరిశోధకురాలు డి.రమాదేవికి యూనివర్సిటీ డాక్టరేట్ ప్రకటించింది. హ్యూమన్ రిసోర్స్ ప్రాక్టీసెస్ ఇన్ పబ్లిక్ ఎంటర్‌ప్రైజెస్ – ఏ స్టడీ ఆన్ ఎల్‌ఐసీ వరంగల్ అనే అంశంపై సమర్పించిన పరిశోధనాత్మక సిద్ధాంత గ్రంథానికి రమాదేవికి డాక్టరేట్ ప్రదానం చేసినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ రాజేందర్ తెలిపారు. రిటైర్డ్ ప్రొఫెసర్ డాక్టర్ టీవీ.సుజాత పర్యవేక్షణలో రమాదేవి తన పీహెచ్‌డీ పూర్తిచేశారు.

ఒకరికి తీవ్రగాయాలు

మడికొండ: రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన కడిపికొండ శివారులో శనివారం రాత్రి జరిగింది. మడికొండ ఎస్సై రాంమోహన్ తెలిపిన వివరాల ప్రకారం వరంగల్ ఎల్బీనగర్, పోచమ్మమైదాన్‌కు చెందిన జన్ను మధు, జన్ను రఘు కలిసి ట్రాలీ ఆటోలో కాజీపేట నుంచి వరంగల్ వైపు వెళ్తున్నారు. ఈ క్రమంలో కడిపికొండ శివారు రాజీవ్ గృహకల్ప సమీపంలో ట్రాలీ ఆటోను గుర్తు తెలియని వాహనం పక్కనుంచి ఢీ కొట్టి వెళ్లింది. దాంతో ట్రాలీఆటో బోల్తాపడడంతో జన్ను మధుకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని చికిత్స నిమిత్తం క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించినట్లు ఎస్సై రాంమోహన్ వివరించారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

ఖిలా వరంగల్: భిక్షాటన చేస్తున్న ఓ గుర్తు తెలియని వ్యక్తి శనివారం మృతి చెందినట్లు ఇన్‌స్పెక్టర్ బొల్లం రమేష్ తెలిపారు. వరంగల్ అండర్ బ్రిడ్జి కింద ఉంటూ శివనగర్ ప్రాంతంలో భిక్షాటన చేసి జీవనం సాగిస్తున్న వ్యక్తి అనారోగ్యానికి గురై మృతి చెంది ఉంటాడని పలువురు భావిస్తున్నారు. పారిశుద్ధ్య కార్మికుడు వేల్పుగొండ మధుకర్ మిల్స్‌కాలనీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా.. గుర్తు తెలియని వ్యక్తి వివరాలు సేకరించి మృతదేహాన్ని ఎంజీఎం మార్చురీలో భద్రపర్చినట్లు ఇన్‌స్పెక్టర్ రమేష్ వివరించారు.

న్యూశాయంపేటను అభివృద్ధి చేస్తా

● ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి

హన్మకొండ: గ్రామీణ వాతావరణంతో అభివృద్ధికి నోచుకోని న్యూశాయంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి అన్నారు. వరంగల్ మహానగర పాలక సంస్థ 31వ డివిజన్ పరిధి హనుమకొండ న్యూశాయంపేటలో రైల్వేగేట్ నుంచి పోచమ్మ ఆలయం వరకు రూ.90.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న అంతర్గత రోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్‌పాయితో కలిసి ఎమ్మెల్యే శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అభివృద్ధి జరగగా, మళ్లీ ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో జరుగుతోందన్నారు. శాయంపేట పోచమ్మ ఉత్సవాలకు ప్రత్యేక విశిష్టత ఉందని, ఉత్సవాల సమయంలో భక్తులకు అసౌకర్యాలు కలుగకుండా చూస్తానని చెప్పారు. ఉత్సవాలకు ముందుగా నిర్ణీత సమయంలో పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో కార్పొరేటర్ మామిండ్ల రాజు, కాంగ్రెస్ నాయకులు సురేందర్, సత్తు రమేష్, కృష్ణ, రవీందర్, రమేష్, సతీష్, అంకేశ్వర్ సురేందర్, గంద్రతి యాదగిరి పాల్గొన్నారు.



అంతర్గత రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులు

కాజీపేటలో తరచూ ట్రాఫిక్ జామ్



చౌరస్తాలో నిలిచిన వాహనాలు

కాజీపేట: కాజీపేట చౌరస్తాలో శనివారం పలుమార్లు ట్రాఫిక్ స్తంభించింది. రాఖీ పౌర్ణమి కావడంతో తోబుట్టువులకు రాఖీలు కట్టడం కోసం వేలాది మంది చౌరస్తా మీదుగా వివిధ వాహనాల్లో రాకపోకలు సాగించారు. దాంతో సిగ్నల్ పాయింట్ వద్ద రహదారికి ఇరువైపులా ట్రాఫిక్ నిలిచిపోయింది. ఇటు ఫాతిమానగర్ బ్రిడ్జి, అటు కడిపికొండ క్రాస్ రోడ్డు వరకు వాహనాలు నిలిచిపోయాయి. ఒకసారి సిగ్నల్ పడి వాహనాలు ఆగితే ఆగిన వాహనాలు సిగ్నల్ దాటడానికి మూడుసార్లు సిగ్నల్ పడడం కోసం వేచి ఉండాల్సిన పరిస్థితి తలెత్తింది. ఈ క్రమంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ వెంకన్న చర్యలు చేపట్టారు. అదనంగా ట్రాఫిక్ సిబ్బందిని నియమించి వాహనదారులకు ఇబ్బందులు కలుగకుండా చూశారు.

వైభవంగా గోవిందరాజుల గిరిప్రదక్షిణ

రామన్నపేట: పౌర్ణమి పర్వదినాన్ని పురస్కరించుకుని గత కొన్ని నెలలుగా నిర్వహిస్తున్న గోవిందరాజుల స్వామి గిరిప్రదక్షిణను శనివారం వైభవంగా నిర్వహించారు. స్వామివారి రథాన్ని సుందరంగా అలంకరించి ఉత్సవ విగ్రహాలను రథంపై ఉంచి కల కనులపండువగా ఊరేగించారు. రాఖీ పౌర్ణమి కావడంతో స్వామిగిరి ప్రదక్షిణకు ఎక్కువ సంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆ ప్రాంతమంతా ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలు, గోవింద నామాలతో స్వామివారి గిరి ప్రదక్షిణ కోలాహలంగా కొనసాగింది. స్థానిక కార్పొరేటర్ చింతాకుల అనిల్, నాయకులు చింతాకుల సునీల్, మీసాల ప్రకాశ్ పాల్గొన్నారు.



గిరిప్రదక్షిణలో పాల్గొన్న భక్తులు

ఉత్సవాలకు ఆలయాల ముస్తాబు



బాబు క్యాంపులో ముస్తాబైన ఆలయం, (ఇన్‌సెట్‌లో) విగ్రహం

కాజీపేట: కనులపండువగా సాగే ఉత్సవాలకు కాజీపేట పట్టణంలోని పోచమ్మ తల్లి ఆలయాలు వైభవంగా ముస్తాబయ్యాయి. చల్లనితల్లిగా భక్తులు కొలిచే పోచమ్మకు శ్రావణ మాసంలో బోనాలు సమర్పించడం ఆనవాయితీ. ఆదివారం నుంచి బుధవారం, ఆదివారాల్లో ఈ నెలాఖరు వరకు పోచమ్మకు ఊరూవాడ బోనాలతో కదిలి జంతు బలులివ్వనున్నారు. పట్టణంలోని పలు కాలనీల్లో ఉన్న పోచమ్మ తల్లి ఆలయాలకు భక్తులు చందాలు వేసుకుని రంగులు వేయించారు. లైట్లు, మైక్‌ల ఏర్పాటు చేశారు. వేప, మామిడి కొమ్మలతో తోరణాలు కట్టారు. ఉత్సవాల నిర్వహణ ప్రారంభమై వారమవుతున్నా చివరి రెండు ఆదివారాలే కీలకం. మేకపోతులు లాగే బండిలో తల్లి ఉత్సవ విగ్రహాలను ఊరేగించనున్నారు. పోతరాజులు, శివసత్తుల నృత్యాలు పోచమ్మతల్లి బోనాల పండుగలో ఆకర్షణగా నిలుస్తాయి. పిల్లాపాపలతో చిలుకల బోనాలు, కల్లు కావడీలతో ఆలయాలకు తరలివెళ్లి, తల్లికి పసుపు, కుంకుమలతోపాటు గాజులు, తెల్లని నూతన వస్త్రాలు సమర్పిస్తారు. కాగా, గ్రామీణ ప్రాంతాల్లో ఊరు పొలిమేరల్లో, పట్టణాల్లో వాడవాడల్లో పోచమ్మతల్లి ఆలయాలను భక్తులు నిర్మించుకున్నారు.

వైభవంగా జంజిరాల పౌర్ణమి



రామన్నపేట: పూజలు చేస్తున్న పద్మశాలీలు



ఖిలా వరంగల్: శివనగర్‌లో జంధ్యాధారణలో..

రామన్నపేట: నగరంలోని పోచమ్మమైదాన్ సెంటర్‌లోని సాయిబాబా ఆలయంలో అఖిల భారత పద్మశాలి సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆడెపు రవీందర్ ఆధ్వర్యంలో జంధ్యాల పౌర్ణమి వేడుకలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి కులదైవం భక్త మార్కండేయుడికి ఆరాధన, కుంకుమ, పసుపుతో అభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో పద్మశాలి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వద్నాల నరేందర్, గౌరవ అధ్యక్షుడు కుసుమ సతీష్, సెక్రటరీ గోరంట్ల రాజు, నాయకులు బేతి అశోక్, వంగరి సూర్యనారాయణ, వెంకటేశ్వర్లు, సంగీత్, సుధాకర్, క్రాంతికుమార్, శ్రీనివాస్, రాజ్‌కుమార్, ఎల్లయ్య, మూర్తి, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జంజీరాల ధారణ వేడుక

రామన్నపేట: నగరంలోని ఎల్‌బీనగర్‌లో పద్మశాలి సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో గాయత్రి జంజిరాల ధారణ, రక్షాబంధన్ వేడుకలను శనివారం నిర్వహించినట్లు బ్రహ్మణుడు పెద్దూరి శ్రీనివాస్ తెలిపారు. ముందుగా గణపతి, గాయత్రి పూజలు నిర్వహించి గాయత్రి మంత్రంతో జంజీరాలు వేసినట్లు వివరించారు. కార్యక్రమంలో పద్మశాలి సేవా ట్రస్ట్ ఉపాధ్యక్షుడు గోరంట్ల రాజు, కార్యదర్శి సుధాకర్, సాంస్కృతిక కార్యదర్శి వెంకటేశ్వర్లు, కోశాధికారి దశరథం, సభ్యులు ప్రభాకర్, ఎల్లయ్య, సదానందం, మహేష్, సారంగపాణి, నాగరాజు పాల్గొన్నారు.



జంజిరాల పూజలో పాల్గొన్న బ్రాహ్మణులు

పద్మశాలీల సామూహిక జంధ్యాధారణ

ఖిలా వరంగల్: వరంగల్ శివనగర్‌లోని మార్కండేయ దేవాలయం వద్ద పద్మశాలి పరపతి సంఘం భవనంలో మేరుగు అశోక్ ఆధ్వర్యంలో పద్మశాలీలకు సామూహిక జంధ్యాధారణ కార్యక్రమం శనివారం శాస్త్రోక్తంగా జరిగింది. ముఖ్యఅతిథిగా కుసుమ సతీష్ హాజరై గాయత్రి హోమం, ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో తాళ్ల సమ్మన్న, ఆడెపు భిక్షపతి, గడ్డం రవి, మాచర్ల రవీందర్, చెన్నూరి దేవేందర్, ఆడెపు వెంకటేష్, బైరి శ్యామ్, పిట్ట రాజేంద్రప్రసాద్, బత్తుల సత్యం, దాసరి శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

అపూర్వమైన పండుగ రక్షాబంధన్



హన్మకొండ కల్చరల్: ఆప్యాయత, అనుబంధాలు సమ్మిళితంగా ప్రకటితమయ్యే అపూర్వమైన పండుగ రక్షాబంధన్ అని ఆధ్యాత్మిక ప్రవచనకర్త వంగల సోమయాజులు పేర్కొన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం, హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఆధ్వర్యంలో మన గుడి శ్రావణ మాసోత్సవాల కార్యక్రమంలో భాగంగా హనుమకొండ రెడ్డికాలనీలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం సాయంత్రం జరిగిన కార్యక్రమంలో శ్రావణ పౌర్ణమి విశిష్టతపై ఆయన ప్రసంగించారు. కార్యక్రమంలో టీటీడీ డీపీపీ ప్రోగ్రాం ఆఫీసర్ రామిరెడ్డి కృష్ణమూర్తి, ఆలయ చైర్మన్ ముప్పిడి విజయ్‌కుమార్, ప్రధాన కార్యదర్శి బత్తిని వెంకటయ్య, అర్చకుడు కొండపాక శ్రీనివాసాచార్యులు, కార్యవర్గ సభ్యులు భాగ్యలక్ష్మి, కరుణశ్రీ, లలిత పాల్గొన్నారు.